స్ప్లిట్ సెకండ్

— జలంధర

మనిషిలో విశృంఖలతను సైకో యనాలిసిస్ ప్రకారం రిగ్రెషన్, రిప్రెషన్, ఓడిపస్ కాంప్లెక్స్ అని విడదీసుకుంటూ పోతే ప్రపంచంలో 'తప్పు' అనే పదానికే అర్థముండదేమో. ఇదంతా చదువుతూంటే అందర్నీ క్షమించే మనిషి యోగత్వంతో జ్వలించి మహోన్నతుడన్నా అవుతాడు. పూర్తిగా అర్థం కాకపోతే జడత్వంతో సినిక్‌గా నన్నా మారతాడు.

డాక్టర్ కనక ఇచ్చిన పుస్తకం పక్కన పడేస్తూ చుట్టూ చూశాడు గుణశేఖరం.

వాతావరణం వర్షంగా, మబ్బుతో ఏదో గుబులు పుట్టిస్తోంది. తెలియని మత్తు ఏదో నరాలను జివ్వుమనిపిస్తోంది. పసుపురంగు పూల తీగెలు మెల్లగా సవ్వడి చేస్తున్నాయి. పువ్వుల సవ్వడి బావుంది సన్నగా నవ్వుకున్నాడు. తోచని ఒంటరితనం ఏదో ఎక్సైట్‌మెంటు కోరుతోంది మనసు.

కాలింగ్ బెల్ ... ఉలిక్కిపడ్డాడు. చేతిలో వేడివేడి టీ కప్పును పక్కనపెట్టి తలుపు తీశాడు.

"మీరు డాక్టర్‌గారే కదూ" ఎవరో పదహారేళ్ళ అమ్మాయి పరికిణీ జాకెట్టు. రోడ్డుమీద నీళ్ళకు కాబోలు పరికిణీ కుచ్చెళ్ళు తడిశాయి. పరీక్షగా అర్థం కాకుండా చూశాడతను విప్పీ విరియని మొగ్గ...

"చెప్పండి..." విసుగ్గా, తొందరగా.... ఖంగారుగా అన్నది కుడిచేత్తో ఎడమ చేతి వేళ్ళను రక్తమొచ్చేట్టు పిండుతోంది.

"అవును. అయితే ఏమంటావు?"

"మీరేనా డాక్టరూ .. సరే ..." లోపలికి వచ్చేస్తూ అన్నది పార్వతి (ఆ తరువాత ఆమె పేరు తెలిసిందతనికి)

ఈ సాహసమేమిటి ఎందుకో కోపం రావడం లేదతనికి.

"ఏం కావాలి నీకు?" నొసలు ముడిబడ్డాయి.

కళ్ళెత్తి సరాసరి కళ్ళలోకి చూసింది ... ఆ రెప్పల్లో మిణుగురు పురుగుల్లా తళుక్కుమన్నాయి చూపులు.

ఎవరీ పిల్ల?

మౌనం ఏదో అర్థం చెపుతోంది. ఎదిగీ ఎదగని వయసు. అరమోడ్పు కన్నులు. చెదిరిన బొట్టు. ఎక్కడో ఆగిపోతున్న ఆశాభోస్లే పాట చివరి చరణాలు...

ఎవరో... ఏమిటో .. చటుక్కున అతని చేతిలో ఆమె చెయ్యి .. రవ్వల ఉంగరాల తళుకుల్లో జాజిపూచెండు ఉన్నట్టుండి హాల్లోకి లాగాడు ఆ అమ్మాయిని.

బెదిరింది ముందు. కళ్ళెత్తి చూసింది. ఆశ్చర్యంగా చూసింది. వెంటనే ఒక నవ్వు నవ్వింది. ఆ చూపు. ఆ నవ్వు.. అప్పటికీ ఎప్పటికీ అర్థం కానివి అతనికి. ఆకాశంనుంచి జారిపడే వెలుగు చుక్కలా కళ్ళు మూయించి తెరిపించింది.

"అది సరే కానీయండి... మా నాన్న తాగి రోడ్డుమీద పడిపోయాడు. తలకు దెబ్బ తగిలింది ... అమ్మ ఒక్కత్తేనం. మీరు వెంటనే రావాలి. ప్లీజ్" ఆ గొంతులో ప్రాణాలు జారిపోతున్నాయన్న బాధ

ఏం మాట్లాడకుండా ఇంట్లోకి వెళ్ళి తలుపు వేసుకోమని చెప్పాడు. లుంగీతోనే బయలుదేరాడు.

"ఆ మందులపెట్టె ఇవ్వండి పట్టుకుంటాను" చటుక్కున తీసుకుని గేటు దాటింది పార్వతి.

అయోమయంగా అనిపించింది గుణశేఖరానికి. రోడ్డు ఎక్కిన తరవాత వెనక్కు తిరిగి ఇంటివరకు చూశాడు. "డాక్టర్ గుణశేఖరం" లైటున్న బోర్డుమీద దేశ విదేశాల డిగ్రీలు తళుక్కుమన్నాయి. అత్తారిచ్చిన కట్నం డబ్బు ఆ పైన తన శ్రమతో కట్టుకున్న ఆరులక్షల బిల్డింగ్ అప్పుడే ప్రారంభమైన వర్షపు చినుకుల మధ్య అద్భుతంగా కనిపించింది. తపతప నీళ్ళలో అడుగులు వేస్తోంది ఆ అమ్మాయి. ఎదిగీ ఎదగని జడ ...ఆ అమ్మాయి లాగానే...ఏదో తళుకు రిబ్బను పెట్టినట్టుంది. చీకట్లో మెరుస్తోంది ఆమె వెనకే మంత్రముగ్ధుడిలా.... తను ... తన స్టేటసేమిటి? రింగరాజపురం దార్లో ఉన్న వెలగని లైట్లు, చీకట్లో తారాటలు పక్కన పోయే మనుషులు ఏదో మాట్లాడుకుంటూ నడుస్తున్నారు.... మనం ఎవరికీ కనబడమనుకున్నప్పుడు. రేపు అనే రోజు లేదనుకున్నప్పుడు మనిషి ఎలా ఉంటాడు?

ఎగ్జిస్టెన్షియాలిజమ్ ఫిలాసఫీ గుర్తొచ్చింది. సన్నగా నవ్వుకున్నాడు. చటుక్కున 'డాక్టర్' కనక గుర్తుకు వచ్చింది.

డాక్టర్ కనక .. న్యూరోసర్జన్ ...చకచక తెల్లచీర కట్టుకుంటూ, స్టెతస్కోపును ఏదో నగలా వేసుకుని రౌండ్సుకు వెళ్ళే కనక— వెన్నెల, మల్లెపూలు, ముత్యాల సరాలు, మృదువుగా మ్రోగే మంజీరాలు.... ఇవన్నీ గుర్తుకు వస్తాయి ఆమెను చూస్తే. కానీ అవన్నీ చూడటానికే ... ఒక్క క్షణం తలెత్తి చూసి, మరో క్షణాన మరో వైపు చూసి మాట్లాడే ఆ అమ్మాయికి లిప్తకు లిప్తకు మధ్యకాలాన్ని ధ్యానం

అమ్మా, అమ్మా, చుట్టూ చీకటి ఏమర్థం కావడంలేదతనికి ఏదో వాసన, అతని గుండెల్లో బలిలాంటి ఆలోచన. భయం. తలుపు తెరచుకుంది నలభై క్యాండిల్స్ బల్బ్ ఓల్టేజ్ డ్రాప్‌తో పాతిక కాండిల్స్‌లా వెలుగుతున్న గడ్డి వెలుతురులో తడిసి ఆరని పట్టుచీర వాసన....



సడం వచ్చు దాని విలువ తెలిసి మరొక చూపుమాత్రమే ఎడి హృదయం మీద ఆడదానికి వచ్చే అధికారం. ప్రేమతో ఆడది వేసుకునే సంకెళ్ళలాంటి కమిట్‌మెంట్స్.... అనీ తెలిసిన మనిషి. డామిట్.... బట్ షి ఈస్ ఎ గుడ్ ఫ్రెండ్.

"ఇదిగో ఇదే ఇల్లు..."

అమ్మా .. అమ్మా.... చుట్టూ చీకటి... ఏమర్థం కావడం లేదతనికి. ఏదో వాసన .. అతని గుండెల్లో బల్లిలాంటి ఆలోచన భయం తలుపు తెరచుకుంది .. నలభై కాండిల్స్ బల్బ్ ఓల్టేజ్ డ్రాప్‌తో పాతిక కాండిల్స్‌లా వెలుగుతున్న గుడ్డి వెలుతురులో తడిసి ఆరని పట్టు చీర వాసన లాంటి ముతక వాసన. ఒక అడుగు ముందుకు, మరొక అడుగు వెనక్కూ వెయ్యలేని మధ్య తరగతి జీవితం .. అందులోనుంచే వచ్చాడతను. అది తప్పించుకోవాలనే బ్రతి కాదు. ఒద్దనుకుంటూనే లోపలికి అడుగు వేశాడు.

నవ్వారు మంచంమీద నలభైఏళ్ళ మనిషి తలకు కట్టు.... ఒకే గదిలో పాతచీరల కర్టెన్లతో వంటగది ఏర్పరచారు మూతలేని మంచినీళ కుండ. పది పన్నెండేళ్ళ కుర్రాళ్ళు ఇద్దరు సత్తు కంచాల్లో అన్నం తింటున్నారు.

"అమ్మా ఈయన ఆకుపచ్చ మేడ డాక్టరుగారు. నాన్నను చూస్తారని తీసుకు వచ్చాను" గబగబ మూల స్టూలు తీసి తుడిచివేస్తూ అంది పార్వతి.

"వస్తున్నా" కర్టెన్ అవతలనుంచి సన్నటి గొంతు. పేషెంట్‌ను చూశాడు నిద్రో, దేలిరియమో ...

"వేడినీళ్ళు కావాలి. నీ పేరు"

"పార్వతి. తెస్తానుండండి" చటుక్కున నవ్వింది. ఎక్కడో చూసిన నవ్వు మట్టిగాజుల చప్పుడు ...

పరికిణీ కొంగుతో తెర్లుతున్న వేన్నీళ్ళు.

"జాగ్రత్త" కంగారుగా అన్నాడతను.

"ఏమౌతుంది ..నాకలవాటే..." సన్నగా దీర్ఘం తీస్తూ అంది.

'ఎక్కడో తనకు బాగా తెలిసిన మనిషిలా అనిపిస్తుందేమిటి ఈ పిల్ల, ఇన్‌జక్షన్ తీస్తూ అనుకున్నాడు. ఏదో గొణుగుతూ అరుస్తూ నిద్రలోకి వెళ్ళిపోయాడా వ్యక్తి.

"ఏం ఫరవాలేదు. ఈ మందులు .. కొంచెం మీ అమ్మగార్ని పిలుస్తావా ?"

"ఉండండి పిలుస్తా. అమ్మా" స్టీలుగ్లాసులో కాఫీ పోసుకుని అడుగున కొంగుపెట్టుకుని బయటకు వచ్చిందామె.

అదుగో సరిగ్గా అప్పుడే కరెంట్ పోయింది.

"ఈ మాతలు...." ఆగిపోయాడతను.

స్టవ్ వెలుతురు తప్ప ఇంకేం లేదు ఆ వెలుతురులో ఆమె తెల్లగాయి ముక్కుపుడక అతని చేతుల్లో టాబ్లెట్స్ స్ట్రిప్స్ తళుక్కుమన్నాయి.

"చెప్పండి శేఖరం..." సన్నటి గొంతు మెసడులో ఏదో నరాల వత్తిడి.... భూతకాలపు పొగమంచుల్లో జ్ఞాపకాల చిత్తికల మీద ప్రణయ సౌగంధావిష్కరణ.

"ఎవరూ ?" జీరగా అన్నాడు. చెపుతుందేమోనన్న భయముంది గొంతుకలో.

"నేను రాజీని ...రాజేశ్వరిని"

"నువ్వా ..."

ఒక్క అడుగు దగ్గరకు వేసింది మట్టిగాజుల చప్పుడు, ఎనామిల్ గాజుల చేతుల్లో కాఫీగ్లాసు పొగలు చల్లారిపోతోంది.

"కాఫీ తీసుకోండి. ఇదుగో వీళ్ళు నా పిల్లలు. ఆయన ఏదో సినిమా కంపెనీలో పని చేస్తున్నారు చెప్పండి మందులు ఎలా వేసుకోవాలో ...." ఆ గొంతులో అభ్యర్థన, పరిస్థితుల గురించి హెచ్చరిక, పిల్లలున్నారు జాగ్రత్త అనే మందలింపు ...అతి సామాన్యంగా వినిపించే ఆ మాటల మధ్య ఎన్ని అర్థాలు....డామిట్ ... ఈ ఆడవాళ్లు ?

చటుక్కున లేచాడు.

"ఇదిగో మందులు ఎలా వెయ్యాలో కాగితం మీద రాశాను. వీలైతే మా ఇంటికి రా....రండి వస్తాను" బయటకు వచ్చేశాడు గుణశేఖరం.

"నేను తోడు రానా ?" పార్వతి వెనకాలే వచ్చినట్టుంది.

నాకా ? నువ్వా ? మరి నీకు తోడు ?" నవ్వుతూ అన్నాడు.

"నాకలవాటే ఈ రోడ్లు మధ్యలో తెలియని గోతులుంటాయి. కాలుజారితే తీసే పని లేదు పొద్దున దాకా"

ఇదే కనక ఉంటే 'జీవితంలా' అని ఉందేది వెంటనే అనుకున్నాడు.

"ఒద్దు. నువ్వుండు"

"వర్షమొస్తోంది. గొడుగు తీసుకెళ్ళండి"

చీకటి

ప్రేమారావు. ప్రేమకుమారి పార్కులో కూర్చున్నారు. ఇంతలో చీకటి పడింది.

"ఇక వెళదాం డార్లింగ్ చీకటి పడింది" అంది ప్రేమకుమారి

"భయం ఎందుకు? నేను నీ ప్రక్కనే వున్నాగా !" అన్నాడు ప్రేమారావు.

"అందుకే భయం" అంది ప్రేమకుమారి

—డి. శ్రీనివాసరెడ్డి (సూర్యాపేట)

ముఖ —సాయికృష్ణప్రసాద్



చీకటిలో తలుపు దగ్గర ఆమె రూపం... గొంతులో పాత ఆప్యాయతల పరిమళాలు.... తీసుకున్నాడు....గాజులస్పర్శ ...రాజీ

గుండెల్లో ఏదో బరువు. గుండెలన్నీ కలిపి ముద్దగా చేసి తాడుకట్టి, మళ్ళీ మడిచి మూట కడుతున్నట్లు ఏదో బాధ...

"టార్చ్‌లైట్ ఉందా?"

"లేదు పిల్లలు విరక్కొట్టారు" మధ్య తరగతి స్త్రీ మూర్తికి అలవాటైన అబద్ధం. టార్చిలైటు ఖరీదు పాతిక రూపాయలు.

"వస్తాను" వెనక్కి తిరిగి చూడకుండా అడుగు వేశాడు. వర్షం కన్న ఈ చీదరించే తడి అలవాటులేని దారి మార్నింగ్ వాక్ వేరు. ఇదేదో నైట్‌మేర్‌లా ఉంది.

తలకాయ తుడుచుకుంటూ, వేడి వేడి టీ తాగుతూ, జుట్టులో వ్రేళ్ల పోనిచ్చి ఆలోచిస్తున్న అతనికి జరిగిందంతా నిద్రలో విపరీతంగా భయపెట్టి చెమటలు పోయించి నిద్ర లేవగానే మర్చిపోయిన కలలా ఉంది.

వెంటనే ఫోన్ తీశాడు. కనకకు ఫోన్ చేద్దామని. ఆర్తిలో ఆవేదనలో జ్ఞాపకమొచ్చేదాకనే స్నేహం. గడియారం పన్నెండు కొట్టింది. డిస్క్రిప్షన్ పనిచేసింది ఎంతైనా డాక్టర్ కనకరెడ్డి.

గదిలో భోజనం పెట్టాడు పనికుర్రాడు.

"అమ్మగారు ఎల్లుండిగాని రారటండీ.. ఫోను చేశారు" చెప్పి వెళిపోయాడు.

దిండులో తలదూర్చి, నిద్రపోదామనుకుని ప్రయత్నిస్తున్నాడు కాని, బ్రెయిన్ స్విచ్... ఆ పూరింట్లో వదలి వచ్చాడు. ఆఫ్ అవదు. ట్రాన్క్వలైజర్ మగతలో ఏవో జ్ఞాపకాలు, మట్టెల చప్పుడు, మెరుస్తున్న ముక్కుపుడక, స్టీలు కాఫీగ్లాసు.

రాజేశ్వరి ...రాజీ....నా రాజీ....

జ్ఞాపకాల తెరలు ఒద్దంటున్న కొద్దీ ఒడ్డును కోసుకుంటూ చెలియలికట్టను దాటుకుంటూ వచ్చే ఆలోచనల అలలు.

* * *

"సంపెగ పొదలు బాబోయ్ నాకు భయం పాములుంటాయి శేఖరం..." భయంగా ఇంతింత కళ్ళతో, ఎర్రటి పూలఓణీ తెల్లటి చేతివేళ్ల చుట్టూ తిప్పుతూ అనే రాజీ.

"పాములా....ఏముంటాయ్ ఇలా నా" మునివేళ్ళతో అందంద మెడను స్పృశించగానే కిలకిల నవ్వుల పువ్వులు కురిపించే రాజీ.... కళ్ళలో మెరుపులు. సన్నజాజి చూపులు. ఓహ్ ఏం సౌందర్యమది! మూగతనం లేదు. స్పందన ఉన్న సౌందర్యం. ఆ అందంలో వాంఛ కన్న సుఖమెక్కువుంది. చూస్తూ యుగాంతాలు గడపచ్చు అనిపించే అందమది. పల్లెటూరి పచ్చదనాల మధ్య ముద్దబంతిపువ్వు బీద స్కూలు మాష్టారుగారి ఆరవకూతురికి, కాలేజీ చదివే కరణంగారిఅబ్బాయి గుణశేఖరానికి పరిచయం గుళ్ళో ప్రారంభమై, గుడి కోనేరు ఒడ్డున పూర్తయింది.... "అయిపోయిందా? ఏమో ...డామిట్.... తల కొట్టుకుంటూ అనుకున్నాడతను.

ఆ అమ్మాయి పైవాళ్ళకి పెళ్ళి చేయలేను

(మిగతా ... 1)

మవ్వే!

-సాయిక్రిష్ణప్రసాద్

"నిన్న కూరగాయల మార్కెట్‌లో వంగుని ఏరుకుంటున్నది మీరేకదూ?" అడిగాడు ఎస్.ఐ.. సుబ్బారావుని.

ఏదో గుర్తుకు తెచ్చుకుంటున్నట్టు కళ్ళు మూసుకొని శంకించాడు సుబ్బారావు "అబ్బే లేదండి ...నిన్న అసలు నేను మార్కెట్‌కే వెళ్ళలేదు" చెప్పాడు సుబ్బారావు.

"ఏం లేదండి; మీరు కూరలు ఏరుకుంటున్నప్పుడు మీ జేబులోంచి పది రూపాయల నోటు జారిపడింది" అన్నాడు ఎస్.ఐ.

"అవునండి ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది; ఆ నోటు నాదే..." అన్నాడు సుబ్బారావు.

"మిస్టర్.....యూ ఆర్ అండర్ అరెస్ట్.... అది దొంగనోటు..." అన్నాడు ఎస్. ఐ.

-పి. హెచ్. సుబ్రహ్మణ్యం (ప్రొద్దుటూరు)

ఆమె తండ్రి. పట్నంలో వుండి డబ్బు రుచి. అదిచ్చే హోదా. అది లేకపోతే మిగిలే నిజాయితీని కూడా ఎలా తాకట్టుపెట్టుకోవాలో నేర్చుకుని అరం చేసుకుని తెలివిగలవాడైపోయాడు గుణశేఖరం ... కానీ. రాజీతో పిచ్చికగూళ్ళు కట్టేటప్పుడు వేలినుండే ఎఱ్ఱగాయి ఉంగరంతో ఆడుకునేటప్పుడు, మామిడికాయలు కాకఎంగిలి చేసుకుని ఉప్పూకారం అద్దుకుని తినేటప్పుడు.

"రాజీ.... మనిద్దరం ఈ ప్రపంచం నుంచి దూరంగా, హాయిగా..." ఇలా మామూలు మాటలు చాలా చెప్పాడు పాయింటేమిటంటే సిన్సియర్‌గా చెప్పాడు నిజమవ్వాలనే చెప్పాడు. తనకు హోదానో. రాజీ వాళ్ళ నాన్నకు డబ్బు ఉండేనో అవన్నీ నిజం చేసుకునేవాడతను.... కానీ. రాజీ కోసరం, డబ్బు బాధ తెలిసిన అతను మరింత దరిద్రంలోకి అడుగుపెట్టలేకపోయాడు కష్టపడి స్కాలర్‌షిప్‌ల మీద చదువుతున్న తనకు ఒక పెద్ద ఇంజనీరుగారి గారాబాల కూతురుతో ఎంగేజ్‌మెంటు జరిగిందని విన్నప్పుడు



"శరీరాలు కోసే చెయ్యి నీది.... మనుష్యుల గుండెలు కోసేటప్పుడు కూడా నీకు బాధ తెలియదు ..." అని పొడుగాటి జడ వెనక్కు వేసుకుంటూ ఏడుపు దిగమింగుతూ, ఎర్రబడ్డ కళ్ళతో చురుక్కున చూసిన రాజీని ఏనాడూ మర్చిపోలేడతను ... ఆ రోజు అలా పొలాల గట్ల మీద చీకట్లో గడ్డివాములు దాటి పోతూ వెళ్ళిపోయింది. మళ్ళీ ఇవ్వాళ చీకట్లో.... నవ్వొచ్చిందతనికి. కరెంటువాళ్ళకు ఎంత సమయస్ఫూర్తి ! కర్టెన్ వెనకాల నుంచి తనను చూసింది కాబోలు.... ఎలా ఉందో....

కానీ తను చేసిన పనికి హృదయాంతరాళాల్లో ఏం పశ్చాత్తాపం లేదతనికి... బతికి నన్నాళ్ళూ సుఖంగా బతక్క. అమ్మో ఆ రాజీ భర్తలా ... ఒద్దు... కానీ, రాజీ... ఆర్థిక పరిస్థితి ఏమిటో.... పార్వతి.... ఉలిక్కిపడ్డాడతను... తల్లిపోలిక. అందుకే పరిచయమున్నట్లనిపించింది ... ఆ పెద్ద కళ్ళు పెద్ద కళ్ళు.... ఆ క్షణంలో చూసిన ఆ చూపు.... ఒళ్ళు జలదరించిందతనికి ... తన చాపల్యం.. తల్లి చెపుతుందా ? ఛా!.... వాళ్ళకు ఏదన్నా సహాయం చెయ్యాలి... తను మంచివాడినని చెప్పాలి... ఏవేవో అర్థంలేని ప్రామిస్‌లు చేసుకుంటూ. తనకు వచ్చిన దైవ ప్రార్థనలన్నీ చేసుకుంటూ, ఎప్పుడో నిద్రలోకి జారిపోయాడతను. ఒంటరిగా ఉన్నప్పుడు, అంతరాత్మ నిద్రలేచినప్పుడు మనిషంత పసివాడు మరొకడుండడు

* * *

"అయ్యగారూ ! ఎవరో రాజేశ్వరిగారటండీ !"

చటుక్కున తలెత్తి చూశాడు.... నిన్నటి నుంచీ రిహార్సల్ వేసుకుంటున్న దృశ్యం ఎదురైంది.... గుమ్మంవద్దర నిండుగా కొంగు కప్పుకుని. ఎఱ్ఱటి కుంకుమబొట్టుతో తలెత్తి చూస్తున్న స్త్రీమూర్తి.... రాజీయేనా.... ఆశ్చర్యంగా చూశాడు— ఉన్నట్లుండి తన భార్య గుర్తొచ్చింది.... ఈ రాజీకన్న పదేళ్ళు చిన్న దానిలా ఉంటుంది— డబ్బు. మెయింటెనెన్స్ ఏమీలేని రాజీ మామూలుగా, పిల్లల తల్లిలా, బాధ్యతల బరువుతో...

"రా—రండి కూర్చోండి"

మెల్లిగా లోపలికి అడుగుపెట్టింది... ఆమె ముందు ఆ ఐశ్వర్యమంతా సిగ్గుపడుతున్నట్లుంది— వీటి కోసరమేనా నన్ను కాదన్నావు ? అని అడిగినట్లనిపించింది.... ఛీ.... గిల్టీ కాన్షియస్ ...

"నేను ఈ ఊళ్ళోనే ఉన్నానని తెలియదా ఇంతకు ముందు నీకు ...మీకు"

"ఫరవాలేదు.... తెలియకేం...మీరు చాలా పెద్ద డాక్టరుకదా !" నవ్వుతూ కళ్ళల్లోకి చూసింది.... "పిల్లలేరి !"

"లేరు"

"ఓహ్.... మీ ఆవిడ"

"ఊరు వెళ్ళింది...."

"నేను మిమ్మల్ని ఒక సహాయం అడుగుదామని వచ్చాను...." కొంగుతో మెడ పత్తుకుంటూ అన్నది.

ఉలిక్కిపడ్డాడు ...

"దానికేం ... కాఫీ తెప్పిస్తానుండు ..." లోపలికి వెళ్ళాడు.

రాత్రి చేసుకున్న ప్రామిస్‌లకు తెల్లవారుఝాము తెలివితేటలు నేర్పింది ఏదో పాత పరిచయం.... ఈ కమిట్‌మెంట్స్ ఏమిటసలు !! స్నేహం స్నేహంగా ఉండాలి కానీ, దానికి ఫలితాలాసించే వాళ్ళంటే అసహ్యం అతనికి. కాసేపు లోపలుండి బయటకు వచ్చాడతను.

సూటిగా చూసింది రాజేశ్వరి.... ఆకళ్ళల్లో కష్టాలు నేర్పిన తెలివితేటలు— ఎందుకో చూడలేక తలవంచుకున్నాడతను.

"ఊఁ చెప్పు—" కుర్చీలో కూర్చుంటూ.. అడగబోయే సహాయానికి రూపాయల్లో ఖరీదు కడుతున్నాడతను.

"మీరు నాకు చెయ్యాల్సిన సహాయం ఏమిటంటే. మన పరిచయాన్ని మీరెక్కడా తెలియనియకండి...."

"రాజీ— అంటే—" సందేహంగా అన్నాడతను.

"మనిద్దరి అనుబంధం చాలా చిన్నప్పుడు ఏమీ తెలియని వయసులోది డాక్టర్‌గారూ ! ఆనాటి నా అమాయకత్వం నా బిడ్డకు ఇప్పుడు ఉండకూడదనుకునే తల్లిని నేను. ఆర్థిక సమస్యల మధ్య. ఈ సినిమా వాతావరణం మధ్య దాని జీవితం ఎటు పోతోందో తెలియటంలేదు.

గోల !

"ఏమిటి ! కూలీలంతా గోలచేస్తున్నారెందుకు !" అడిగాడు కాంట్రాక్టర్ మేస్త్రీని.

"దున్నేవాడిదే భూమిలాగ కట్టేవాడిదే ఇల్లు అంటున్నారండి" చెప్పాడు మేస్త్రీ.

—టి. తులసీప్రతాప్ (బెల్లంపల్లి)

ఏ స్టేషన్ ?

—నూతన్



ఈ మేడ గురించీ, మీ ఇంటో పూవుల గురించీ ఎప్పుడూ వర్ణిస్తుంటే విననట్లు ఊరుకునేదాన్ని నేను.... కానీ, నిన్న అవకాశం రాగానే మీ ఇంటికి వచ్చింది మీ ఇంటి నుంచి మా ఇంటి మధ్యలో మాకు అందుబాటులో ఉండే ఆరుగురు డాక్టర్లున్నారు. అయినా, ఇక్కడికే వచ్చింది— అర్థమైందనుకుంటాను ..." సూటిగా చూస్తోంది.

"కానీ రాజీ...."

"ఆనాటి రాజీ ఐశ్వర్యమంటే ఏమిటో తెలియకుండానే మిమ్మల్ని కోరింది. కానీ ప్రలోభపడతారు. కానీ, ఈనాటి పిల్లలు పేరు ... ఈ రంగులకలలకు దూరంగా ఉండాలి-"

అతనికేమీ అర్థం కావడంలేదు.... పర్సు తీసుకుని చేతిలో రెడీగా పెట్టుకున్న ఆ వికఈ సమస్య.... దీన్నేమనాలో అర్థం కావడం లేదు.... కొంపతీసి పార్వతి ఏమన్నా చెప్పిందా ? ఉలిక్కిపడ్డాడు

దాన్ని చదివించలేక ఆపేస్తున్నాము.... ఎకుట్టు క్లాసుకో పంపుతాను ...కానీ మీరంటే దానికి చాలా హీరో వర్షిప్ ... ఒకవేళ మీ దగ్గరకు మళ్ళీ వస్తే పరిస్థితులు గ్రహించుకోమని కేకలు వెయ్యండి వీలైతే....వస్తాను...." చటుక్కున లేచింది

"కాఫీ తెస్తోంది రాజీ...."

తలెత్తి సూటిగా చూసింది...." అప్పటి నుంచీ, ఇప్పటిదాకా అలవాట్లు మారలేదు నాకు. ... వస్తాను .. అన్నట్లు మా గొడుగు...

"ఆ తెప్పిస్తానుండు ... రాము" అరిచాడతను.

సరిగ్గా అప్పుడే చూశాడు ఆమె చేతికున్న ఎర్రరాయి ఇమిటేషన్ ఉంగరం .. తను ఆమె పుట్టినరోజుకు మద్రాసునుంచి తెచ్చిచ్చిన పన్నెండు రూపాయల ఉంగరం.... చలించిపోయాడతను. అంటే రాజీ ఇంకా ఏదీ మర్చిపోలేదా ! మరి ఈ మాటలు ?!.... మెల్లిగా పసుపుతాడు. చేతికి ఎర్రరాయి ఉంగరం ఈ రెండింటి మధ్యలోని రాజీ హృదయాన్ని ఏ భాష్యకారుడు అర్థం చెపుతాడు ? ఏనాడూ లేనిది అతని కళ్ళల్లో నీరు తిరిగింది. ఇప్పుడు తనతో మాట్లాడింది ఇల్లాలు అయిన రాజేశ్వరి. పసుపుతాడుకు, బాధ్యతలకు తలవంచిన స్త్రీమూర్తి ... కానీ ఈ ఇమిటేషన్ ఉంగరాన్ని పారెయ్యలేని ఆ రాజీని. ఎవరు చూస్తారు ? ఎవరికి కావాలి ?

ఆడదాన్లో ఎంత స్ప్లిట్ పర్సనాలిటీ !!

"వస్తా ..." గొడుగు పట్టుకుని తలొంచుకుని అడుగులు వేస్తూ వెళ్ళిపోతున్న ఆమెను చూస్తూ అవాక్కై నిలబడిపోయాడతను.

* *

"ఇంతకీ ఏమిటంటావ్ ?" బీచ్ ఒడ్డున ఇసుక గుట్టగా పోస్తూ అంది డాక్టర్ కనక.... రోజా రంగు చీరతో, సన్నటి బంగారు గాజుల్తో అసలుసిసలైన అందమైన ఆడపిల్లలా ఉంది.

"నువ్వు చాలా అందంగా ఉన్నావు" అంటే "సముద్రం ఎందుకు చెలియలకట్ట దాటదంటావ్ ?" అని అంటించి నోరుమూయిస్తుందని తెలుసు అతనికి .. అందుకే అనడు.

"రాజీ వచ్చిన...."

"ఏం మొహాన సాచి లెంపకాయ కొట్టినట్టుందా ? పిచ్చివాడా ! నిజంగా ప్రేమించిన ఆడది శాడిస్టన్నా అవుతుంది. యోగినన్నా అవుతుంది....నిన్ను చిక్కుల్లో పెట్టలేని నీ రాజీ అందుకే సున్నితంగా తప్పుకుంది..."

'నిజమేనేమో...తృప్తి. అహం. డబ్బు నన్ను ఆలోచింపనీయడం లేదా ?' ఆలోచిస్తున్నాడతను. మరి అన్నీ ఉన్నాయి కనకకు ... ఆమెకు ఎందు కర్థమౌతుందో !

"అది సరే పార్వతి సంగతి ఏమిటీ అని...."

"ఏమైంది ?"

చెప్పక తప్పలేదతనికి. ఆశ్చర్యంగా వింటోందామె. ఒక ఆడదానిలా కాదు.... సైకాలజిస్టులా. స్నేహితురాలిలా.

"నువ్వు గుణశేఖరానివి కాదు, దుర్గుణశేఖరానివి....ఫూల్‌వి" ఇసుక గుప్పెంతా కదిపేస్తూ తెగ తిట్టేసింది కనక.

ఏంచెయ్యాలి ?

"మన సూపర్ బజారులో చాలు వస్తువులు ఎత్తుకెళ్ళేవాళ్ళు ఎక్కువయ్యారు. ఏంచెయ్యాలో అర్థంకావడం లేదు ..." అన్నాడు మేనేజర్ ముకుందం గుమస్తా గున్నాథంతో.

"ఓ మెలకన్ను వాటిని కాపలా వేస్తే సరి ..." అన్నాడు గున్నాథం

— ఐ. పి. వాట్స్ (గోదావరిఖని)

ఆదెవరు ?

— ఏ.వి.ఎమ్.



అవసరంలేదు

"ఇకనుంచీ నాకు చాక్లెట్లు ఇవ్వాల్సిన వసరం లేదండీ..." అన్నాడు, ఏడేళ్ళ శీను, మోహన్‌రావుతో.

"ఏం?" ఆశ్చర్యంగా అడిగాడు మోహనరావు.

"మాఅక్కకు పెళ్ళికుదిరిపోయింది" చెప్పాడు శీను

—'భాస్కర' (కర్నూలు)

హాయిగా ఉంది అతనికి ఒక రకంగా అలా తిక్షతూంటే—

"ఫ్రాయిడ్ ఆనాడే చెప్పాడు సైకో అనాలిసిస్‌లో మనిషి అనే జంతువులో ఏ మేమి ఆలోచనలుంటాయో ...."

"ఇంతకీ పార్వతి విషయం...."

"ఏముందీ? ఈ కాలం ఆడపిల్ల ... పరిస్థితుల్నుంచి పారిపోదామని చూస్తూంది....ఏ ఎండమావుల వెనకాలపడ్డా ఆశ్చర్యపడక్కర్లేదు. పైగా అందంగా ఉందంటున్నావుగా....ఆ విషయము తెలియపర్చే వాళ్లెవరైనా ఉంటే చాలు ప్రమాదానికి...."

నిట్టూర్చాడు అతను— ఇది వింటే రాజీ గుండె ఏమౌతుంది? నిజమే....రాత్రి వర్షంలో ఒత్తిడిలో ఎవరో తెలియకుండా ఆ పిల్ల వెంట తీసుకెళ్ళగలిగింది తన లాంటి లౌక్యుణ్ణి...

"అసలు నేను ఆ క్షణంలో ఎలా వెళ్లాను కనకా! ఆ వెళ్ళడం వల్లేకదా ఇంతమధన.... ఆ పిల్ల ఒక్క చూపుతో..."

"అదే స్ప్లిట్ సెకండ్ డాక్టర్.... ఎంతో సమయం మన వేళ్ళసందునుంచి జారిపోతుంది ....కానీ. ఏ ఒక్క క్షణమో, మన జీవితాన్ని తలక్రిందులు చేసి జీవన విధానాన్నే మార్చేస్తుంది..." కళ్ళు దులువుకుంటూ లేచింది కనక. ఏదో పుస్తకం జారిపడింది....

తీసి చూశాడు శేఖరం .. ఛారిటీస్ టికెట్టు బుక్. ఇలాంటి వాటికి ఫస్ట్ విక్టిమ్ సాధారణంగా అతనే ...

"ఒక డ్రింక్ బాటిల్ డబ్బు కాదనుకుని ఒక టికెట్ కొనండి" అని చంపి కొనిపిస్తుంది.

"ఊ: ఎంత టాక్ట్..." నవ్వుతూ అన్నాడతను.

చటుక్కున లాక్కుంది....

"చూడు ఛారిటీతో బాధ్యతలు తప్పించుకోవాలనుకోకు....ఈ నాన్ కమిట్‌మెంట్ మెంటాలిటీ అంటేనే కోపం నాకు. నువ్వు చెయ్యవలసిన పని పార్వతిని దార్లోపెట్టి ఏదన్నా జీవనోపాధి చూపించడం.... భయంకరమైన ఎండమావుల వెనకాల పరిగెత్తకుండా చూడడం సొసైటీకి మరొక అతుకుల ప్లాస్టిక్ బొమ్మ తయారవకుండా జాగ్రతపడు. అర్థమైందా? నీ ముందు ఒక గొప్ప పనుంది శేఖరం.... పూర్తి చెయ్యి.... నేను కూడా సహకరిస్తాను రాజీ పెద ప్రేమను దాచుకో.... కానీ ఈ మాత్రమన్నా చేసి, నిన్నూ, నీ ప్రేమనూ కూడా గౌరవించుకో ప్లీజ్ ..." చేతులు కట్టుకుని నలటి సముద్రంపై క్షణానికొకసారిపడే లైట్‌హౌస్ కాంతిలో తళుక్కున మెరుస్తోందామె ...అలాగే చూస్తూ ఉండిపోయాడు.

నిజం.... కనక అన్నదెంతో నిజం .. చీకటి అడవిలో చిక్కడిపోయి బైటపడ్డ పసివాడికి తల్లి కనబడ్డట్టు హాయిగా ఉంది మనసు. మెల్లగా కారువైపు అడుగులువేస్తూంది డాక్టర్ కనక....

సన్నగా నవ్వుకున్నాడు ... స్నేహం చాలా గొప్పది ... అది మనిషి ఉన్నతమైన అధికారమిస్తుంది"

మెల్లగా వెనకగా అడుగులువేస్తూ ఆమెను కలుసుకున్నాడతను. ❋

తెల్ల వెంట్రుకలు

...డె అవసరంలేదు. మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్లవెంట్రుకలు మామూలు నలుపులోనికి మారి స్థిరంగా వుంటాయి. మెదడును చల్లపరచి, జ్ఞాపకశక్తిని వృద్ధి చేస్తుంది మెదడుతో పనిచేసేవారికి వరప్రసాదిని. పూర్తి కోర్సు చికిత్సకు ధర రు. 30/- పోస్టేజి. ప్యాకింగ్ అదనం.

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించిన వెంటనే మచ్చల రంగులో మార్పు కన్పిస్తుంది. మా చికిత్సను పొంది అది ఎలా పనిచేస్తుందో ప్రయత్నించండి. పూర్తి జబ్బు పూర్తి వివరాలు వ్రాసి ఉచితమందు ప్యాకెట్ పొందండి.

SHYAM AYURVED BHAVAN
P.O. KATRI SARAI (GAYA)



గోల్డన్ జర్దా

స్వచ్ఛమైన, మంచి సువాసన గల పొగాకుతో ఆరోగ్యప్రదంగా మిశ్రమంచేసి తయారుచేయబడినది

నిర్మాత : శ్రీ బాలాజి ప్రొడక్ట్స్

జనరల్ బజారు సికింద్రాబాదు-3 ఫోను ఆఫీసు : 76410 ఫాక్టరీ : 74975